శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

వరద ప్రాంతాల్లో మంత్రులతో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్, డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మైలవరం ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి గొల్లపూడి వెంతెన, జక్కంపూడి కాలనీలో పర్యటించారు. ప్రతి వీధికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. నష్టపరిహారాన్ని వీలైనంతా త్వరగా అంచనా వేసి బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రివర్యులు, ఇతర ఎమ్మెల్యేలతో కలిసి బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసి, స్థానికులకు ఎటువంటి అవసరం వచ్చినా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

వరద బాధితులకి బాలాజీ ఏజెన్సీస్ (మహీంద్రా డీలర్) వితరణ

రూ. 3 లక్షల చెక్ జిల్లా కలెక్టర్‌కు అందజేత

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : ప్రకృతి ప్రకోపానికి గురై వరదల్లో అల్లాడుతున్న బాధితులను ఆదుకునేందుకు నెల్లూరు మహీంద్రా అండ్ మహీంద్రా కార్స్ షోరూం (శ్రీ బాలాజీ ఏజెన్సీస్ అండ్ ఇంటర్నీ) నిర్వాహకులు ముందుకు వచ్చారు. వారి షోరూంలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల ఒక్కరోజు జీతంతో పాటు ఇంకొంత నగదును చేర్చి రూ. 3 లక్షల చెక్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా షోరూం మేనేజింగ్ పాట్నర్ అనుమకొండ నరేంద్ర నాథ్ మాట్లాడుతూ విజయవాడ వరదబాధితులను ఆదుకోవడం అందరి బాధ్యత అన్నారు. వారిని ఆదుకునేందుకు తమ ఉద్యోగులు ఒక్క రోజు వేతనాన్ని అందించారని ఆ నగదుకు మరికొంత నగదును చేర్చి మొత్తం సేకరించిన మూడు లక్షల రూపాయిల నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతులు మీదుగా పంపించడం సంతోషంగా ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు ఎప్పుడు సంభవించిన ప్రజలను ఆదుకునేందుకు తమ సంస్థ ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాధితులను ఆదుకునేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ఆడిటర్ వడ్లమూడి ముని వెంకట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిఫల్‌శాఖా మంత్రి నారాయణతో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

బుచ్చి సెప్టెంబర్ 10ప్రభాతవార్త : మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణతో కలిసి బుచ్చిరెడ్డిపాళెం కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి గత వారం రోజుల నుండి విజయవాడ లోని సింగి నగర్, పాయకాపురం ప్రాంతలలో పర్యటిస్తు ఇండ్లలోకి వచ్చిన నీటి తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి విజయవాడ నుండి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం నుండి వచ్చి శానిటేషన్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బందితో కలిసి విజయవాడలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి నారాయణ ఒక సాధారణ వ్యక్తిలాగా మాతో కలిసి మాకు ఆయన సూచనలు ఇచ్చారని చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలా బాధితులకు సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు.

షిఫ్టుల వారీగా నిమజ్జనం ప్రదేశాల్లో పారిశుద్ధ్య నిర్వహణ

ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్,పెన్నా నది తిక్కన ఘాట్ ల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా వంద మంది పారిశుద్ధ్య కార్మికులను మూడు షిఫ్టులలో నియమించి నిరంతరం పర్యవేక్షిస్తున్నా మని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య తెలియజేశారు.నిమజ్జనం ఘాట్‌ల వద్ద జరుగుతున్న పారిశుధ్య పనులను డాక్టరు మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరద సహాయక చర్యల్లో నెల్లూరు నగర పాలక సంస్థ నుంచి 325 మంది కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొని సేవలందిస్తున్నారని తెలిపారు.నగరంలో పారిశుధ్య పనుల నిర్వహణకు ప్రత్యామ్నాయంగా 300 మంది తాత్కాలిక ప్రైవేటు సిబ్బందని మరో నాలుగు రోజుల సేవల కోసం నియమించుకున్నామని డాక్టర్ తెలిపారు.నిమజ్జనం ఘాట్ లవద్ద పూలు,అరటి ఆకులు,ఇతర వ్యార్థాలు వేయకుండా భక్తులంతా సహకరించాలని డాక్టర్ సూచించారు.

రూ.3లక్షల చెక్కుని కలెక్టర్‌కి అందించిన గిరిధర్‌రెడ్డి

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాత వార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగు నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని కలిసి విజయవాడ వరద బాధితులకు అండగా 20వ డివిజన్ ఇస్కాన్ సిటీకి చెందిన పమ్మిడి శ్రీనివాసులు, ఆయన కుమారులు మోహిత్ ఈశ్వర్, చరిత్‌బాబు లక్ష రూపాయలు, నెల్లూరు హోటల్ అసోసియేషన్ వారు లక్ష ఐదు వందలు రూపాయలు, నెల్లూరు రూరల్ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ లక్ష రూపాయలు, మొత్తం రూ.3లక్షల 500 ల చెక్కును వారి తరుపున కలెక్టర్ ఓ.ఆనంద్‌కి ఆయన ఛాంబర్లో గిరిధర్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ మన్నేపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయంనిధికి నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ విరాళం

నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త: ఇటీవల విజయవాడకు వచ్చిన వరదలకు సంబంధించి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డిఐజి.వి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మొత్తం నగదు 1,93,000 ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇటీవల విరాళం పంపించారు.ఇందులో డిఐజి ఆఫీసు,డి.ఆర్ మార్కెట్ వ్యాల్యూ జిల్లా రిజిస్ట్రార్ తో స్టోన్ హౌస్‌పేట, ఇందుకూరుపేట, ఉదయగిరి, వింజమూరు, కందుకూరు, రాపూర్, ఆత్మకూరు, అల్లూరు, కావలి, పొదలకూరు,బుజ బుజ నెల్లూరు,బుచ్చి రెడ్డి పాలెం,ముత్తుకూరు,కోవూరు ల సబ్ రిజిస్ట్రార్ లు అందరూ కలిసి భాగస్వామ్యం అయి ప్రభుత్వానికి పంపించారు.

కోర్టులో లొంగిపోయిన నగర మేయర్ భర్త

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త నెల్లూరు నగర పూర్వ కమిషనర్ సంతకాల ఫోర్జరీ కేసులో ముఖ్య నిందితుడైన జయవర్ధన్ మంగళవారం జిల్లా కోర్టులో లొంగిపోయారు. అనంతరం కోర్టు అతనికి 14 రోజుల రిమాండ్ విధించింది. నెల్లూరు నగర మేయర్ పి. స్రవంతి భర్త అయిన జయవర్ధన్ నెల్లూరు కార్పొరేషన్‌లో అచ్చులను సృష్టించిన అధికారుల ఫోర్జరీ సంతకాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఇతని కోసం పలు ప్రాంతాల్లో పోలీసులు దర్యాప్తు చర్యలు చేపట్టినప్పటికీ, తృటిలో తప్పించుకున్నాడు. ఉన్నత న్యాయస్థానాలు జయవర్ధన్ పెట్టుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించడంతో చేసేదేమీ లేక అతను జిల్లా కోర్టులో లొంగిపోయాడు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, సెప్టెంబర్10, ప్రభాత వార్త: మండలంలోని సోమశిల జలాశయానికి మంగళవారం సాయంత్రానికి 15,550 క్యూసెక్కుల వంతున వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో 47.92 టిఎంసిలకు నీటిమట్టం చేరుకుంది. జలాశయం నుంచి దిగువకు ఎన్ఎఫ్‌సి కెనాల్‌కు 5క్యూసెక్కు, పెన్నా డెల్టాకు 550క్యూసెక్కులు, కండలేరు వరద కాలువకు 8వేల క్యూసెక్కుల వంతున దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం జలాశయంలో 95.924 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

క్యాన్సర్ రహిత కోవూరే నా లక్ష్యం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త క్యాన్సర్ రహిత కోవూరు తన లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. మంగళవారం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేటలో క్యాన్సర్ స్క్రినిగ్ నిర్వహించే పింక్ బస్ సేవలను ఆమె నుంచి ప్రారంభించారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో ఉన్న అనుమానాలు, అపోహలు తొలగించే ప్రయత్నంలో భాగంగా మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో స్థానికులను ఈ కార్యక్రమానికి తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ తనను ఆడపడుచులా ఆదరించి కోవూరు ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించిన అక్క చెల్లెళ్ళు, అన్న తమ్ముళ్ళు రుణం తీసుకోవడం కోసమే ప్రజాహిత కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి అయినప్పటికి ప్రాథమిక దశలో గుర్తిస్తే 90 శాతం వరకు నయం అయ్యే అవకాశముందన్నారు. క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గంగా మార్చాలన్నా నా లక్ష్య సాధనలో అడుగడుగునా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రోత్సాహం ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పింక్ బస్ అయిదు రోజుల పాటు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు తిరుపతి స్విమ్స్‌కు చెందిన అంకాలజిస్టుల ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక లక్షణాలు గుర్తించే పక్రియకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో దాదాపు 45 రోజులు ఈ పింక్ బస్ సేవలందిస్తుందన్నారు. క్యాన్సర్ టెస్టులు చేయించుకోవడానికి భయదనక్కెర్లేదని 35 సంవత్సరాలుపైబడ్డ ప్రతి మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని కోరారు. గ్రామాల్లో మహిళలకు క్యాన్సర్ పరీక్షలకు సంబంధించి చేపట్టే అవగాహన కార్యక్రమాలలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు సహకరించాలని కోరారు. అనంతరం తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ వైస్ చైర్మన్ ఆర్‌వీ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో గుండె జబ్బులు తరువాత క్యాన్సర్ రెండో ప్రాణాంతక వ్యాధిగా మారిందన్నారు. ప్రాథమిక దశలో గుర్తించకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయమయ్యే అవకాశం ఉందన్నారు. పెద్ద పెద్ద పట్టణాలకే పరిమితమైన ఖరీదైన క్యాన్సర్ స్క్రీనింగ్స్‌ను కనీస వైద్య సదుపాయాలు లేని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న వీపీఆర్ ఫౌండేషన్ నిర్వాహకులైన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను స్విమ్స్ వైస్ చైర్మన్ ఆర్‌వీ కుమార్ అభినందించారు. ప్రాథమిక దశలో క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయితే అనంతర వైద్య సేవలు తాము తిరుపతిలోని స్విమ్స్‌లో ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తున్న వేమిరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో వీపీఆర్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను కొనియాడారు. క్యాన్సర్ స్క్రీనింగ్స్‌కు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్ల పింక్ బస్ సిబ్బందితో సహకరించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. మహిళలు ఎటువంటి సంకోచం లేకుండా క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేయించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తనయులు ప్రముఖ రేడియాలజిస్టు అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పింక్ బస్‌లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వేయల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్‌లకు సంబంధించిన ఫ్రీ స్క్రీనింగ్ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎక్కువ మంది బ్రెస్ట్ క్యాన్సర్ భారిన పడుతున్న కారణంగా 45 ఏళ్లు పై బడ్డ మహిళలు తప్పనిసరిగా మోమోగ్రఫీ అనే పరీక్ష చేయించుకోవాలనే నిబంధన పెట్టిన కారణంగా పాశ్చత్య దేశాలలో క్యాన్సర్‌ను అదుపు చేయగలిగారన్నారు. క్యాన్సర్ డెత్స్ విషయంలో గర్భాశ క్యాన్సర్ రెండో స్థానంలో ఉందన్నారు. పాశ్చాత్య దేశాల మాదిరిగా 20 నుంచి 30 ఏళ్ల వయసున్న మహిళలకు మూడేళ్లకోసారి 30 నుంచి 65 ఏళ్ల వయసున్న వారికి మూడు నుంచి ఐదేళ్లకోసారి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తే క్యాన్సర్ వ్యాధిని సమూలంగా రూపుమాపవచ్చన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పెంచలయ్య, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, టీడీపీ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, వీరేంద్రచౌదరి, విజయ్ కుమార్, రవి, పవన్ రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, కైలాసం ఆదిశేషయ్య, జనసే నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి కమిటీ సమావేశం

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమితి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల శాఖ ద్వారా ఏర్పాటు చేసిన క్లస్టర్‌లకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో పిఎంఇజిపి పథకం క్రింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రైవేట్ సెక్టార్ బ్యాంకుల ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి బ్యాంకు రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. ప్రైవేట్ సెక్టార్ బ్యాంకు ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో నెలాఖరు లోగా కౌలు రైతులకు లోన్ క్రెడిట్ కార్డ్స్ మంజూరు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో ఉద్యానవన, మత్స్య, పశుసంవర్ధక రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్స్ పంపిణీ చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు 2 లక్షల వరకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డిఎం ప్రదీప్ కుమార్, రిజర్వ్ బ్యాంకు ఏజిఎం హనుమ కుమారి, నాబార్డ్ డిడిఎం బాబు, వ్యవసాయ శాఖ జెడి సత్యవాణి, పశుసంవర్ధక శాఖ జెడి కోటేశ్వర రావు, మత్స్యశాఖ జెడి నాగేశ్వర రావు, చేనేత శాఖ ఏడి వరప్రసాద్, ఎస్‌బిఐ ప్రతినిధి శ్రీనివాసరావు, ఏపిజిపి బ్యాంక్ ప్రతినిధి మోహన్ రెడ్డి, కెనరా బ్యాంక్ ప్రతినిధి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆనంద్

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని కలెక్టర్ ఆనంద్ మంగళవారం సందర్శించారు. కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి పూలగుచ్చంతో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆనంద్‌కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం పొనక, కనకమ్మ, పట్టు వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి కలెక్టర్‌కి గాంధీ ఆశ్రమం యొక్క చరిత్రను మరియు ఆశ్రమం యొక్క విశేషాలను వివరించారు. అదే విధంగా ఆశ్రమంలో జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాల గురించి క్లుప్తంగా వివరించారు. అదే విధంగా గాంధీ ఆశ్రమంలో ఉన్న సమస్యల గురించి వివరించారు. గాంధీ ఆశ్రమంలో ఆగి ఉన్న సైడ్ వాల్ నిర్మాణం గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఉన్నటువంటి ఏకైక మహాత్మాగాంధీ ఆశ్రమం, పినాకిని సత్యాగ్రహం గాంధీ ఆశ్రమం, అదే విధంగా మహాత్మాగాంధీ నడయాడినటువంటి గాంధీ వారి స్వస్థలతో ప్రారంబించిన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాన్ని చూడాలని ఆకాంక్షతో ఇక్కడికి వచ్చానని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి అదే విధంగా జిల్లాలో పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరుపేట ఎంపీడీఓ కే.నాగేంద్రబాబు, పల్లిపాడు సర్పంచ్ రెడ్డిపోగు సుధాకర్, పల్లిపాడు పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, పల్లిపాడు వీఆర్వో రఘుపతి, సచివాలయం సిబ్బంది, మాజీ ఎంపీటీసీ వెంకటరమణయ్య, ఏడుకొండలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం

వింజమూరు, సెప్టెంబర్10ప్రభాతవార్త : విజయవాడలో గంగమ్మతల్లి ఆగ్రహానికి గురై ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న విజయవాడ వాసులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ తోడున్నారని , ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బాధిత కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారు. గడిచిన 10రోజుల నుండి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలసి ముఖ్యమంత్రి ఆదేశించిన విధంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు. విజయవాడలోని 62వ డివిజన్‌లో స్థానిక నేతలతో కలసి జరిగిన నష్టాన్ని పరిశీలిస్తున్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ చేయిచేయి కలిపి పెద్ద ఎత్తున విరాళాలు అందజేసి వరద బాధితులను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఏ ఒక్కరూ దిగులుపడకుండా ధైర్యంగా ఉండాలని భరోసా కల్పిస్తున్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ పొలిటికల్ వింగ్ మాలేపాటి చైతన్య, మన్నెం మధురెడ్డి, మాజీ ఇఒ కనకదుర్గాదేవి, కనకదుర్గమ్మ ఆలయ సెక్రటరీ సూర్యకుమారి, పార్టీ నాయకులు సతీష్, రమణ, సాయిసాత్విక్, పెనుగొండ శ్రీనివాసులు, దోమకొండ రవికుమార్, రత్నాకర్, రేపాకుల శ్రీనివాస్ , శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సహకార వ్యవస్థ అతి ప్రాచీనమైనది : అభివృద్ధి పథంలో పడుగుపాడు సహకార సొసైటీ

కోవూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త : రాష్ట్రంలోనే సహకార వ్యవస్థ అతి పురాతనమైనదని 1919లో ఏర్పడిన ఈ సహకార వ్యవస్థకు 105 సంవత్సరాల చరిత్ర ఉందని, రైతులే సమిష్టిగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని జిల్లా సహకార శాఖ అధికారి జి. గుర్రప్ప అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంబంధించి మంగళవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంజూమర్ బ్యాంకులు కేవలం పెద్ద పెద్ద వారికి మాత్రమే సేవలు అందిస్తాయని, అయితే సహకార సొసైటీలు రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతాయన్నారు. ఇటువంటి మహాజన సభలను ప్రతి సహకార సొసైటీ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందులో సభ్యుల యొక్క సలహాలు, సూచనలు, అభిప్రాయాలు తీసుకోవడమే కాకుండా ఆ సంవత్సరం అయిన జమా ఖర్చుల వివరాలను సభ ముందు ఉంచి వారి అనుమతి తీసుకోవాలన్నారు. జిల్లాలో 78 సహకార సంఘాలు ఉంటే అందులో పడుగుపాడు సొసైటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగడమే కాకుండా మంచి సొసైటీగా గుర్తింపు పొందిందన్నారు. కంప్యూటీకరణ కార్యక్రమంలో జిల్లాలో పడుగుపాడు సహకార సొసైటీని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. సొసైటీలు పూర్తిస్థాయిలో కంప్యూటీకరణ పూర్తయితే పారదర్శకతతో పాటు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోనే ఈ సొసైటీకి ధాన్యం ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు ఇటీవల జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్ ద్వారా తీర్మానం చేయడం జరిగిందన్నారు.ఇనమడుగులో ఉన్న రెండు ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా త్వరలో ఇనమడుగు గ్రామంలో హెచ్‌పీసీఎల్ వారి సహకారంతో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కూడా ప్రతిపదనలు సిద్ధం అయ్యాయన్నారు. సహకార పరపతి సంఘం కేవలం రైతులకు రుణాలు ఇవ్వడమే కాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ సొసైటీ దృష్టి పెట్టడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. బంగారు ఆభరణాలపై సకాలంలో రైతులకు రుణాలు అందించడమే కాకుండా లాకర్ సదుపాయం ఏర్పాటు చేసి రైతులకు ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ యలమందరావు, ఎస్ఎల్ డీసీవో సుభాషిణి, పడుగుపాడు సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కె. సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, సహకార విద్యాధికారి గోగుల శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పరిధిలోని వాటాదారులైన రైతులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

గంగదేవిపల్లిలో వివాహిత దారుణ హత్య : క్షణికావేశంతో భార్యను గొంతు కోసిన భర్త

సైదాపురం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహితను కట్టుకున్న భర్తే దారుణంగా గొంతు కోసి హత్య చేసి నేరుగా పోలీసు స్టేషన్‌లో లొంగిపోయిన సంఘటన సైదాపురం మండలంలో చోటు చేసుకుంది. రాపూరు సీఐ విజయ్‌కృష్ణ వివరాల మేరకు.. మండల పరిధిలోని గంగదేవిపల్లి గ్రామంలోని హరిజనవాడకు చెందిన చింతలపూడి మహేంద్రకు అదే గ్రామానికి చెందిన లావణ్య(30)తో పదేళ్ల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు వరుణ్(10), జయవర్ధన్(8) వయస్సు ఉన్న ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే ఏడాది నుండి భార్య భర్తల మధ్య తరచుగా కుటుంబ కలహాల నేపథ్యంలో వివాదాలు జరుగుతున్నాయి. దీంతో పలు మార్లు స్థానిక పెద్దలు, బంధువులు సర్దిచెప్తూ కాపురం చేసుకోమని చెప్తూ వచ్చారు. అయితే సోమవారం రాత్రి వారి మధ్య మళ్లీ వివాదం చోటు చేసుకుంది. దీంతో లావణ్య మంగళవారం తెల్లవార

ఆర్ఎస్ఆర్‌లో భారత్ ఆర్మీ అధికారులు

బిట్రగుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం భారత్ ఆర్మీ అధికారులు సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి. ఎన్.రెడ్డి తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలైన సందర్భంగా భారత్ ఆర్మీ 60 మందితో పియాచిన్ నుండి ఇందిరాపార్క్ వరకు 5 వేల 500 కిలోమీటర్లు సైకిల్ ర్యాలీతో వెళ్తున్న సందర్భంగా తమ కళాశాలని సందర్శించి బిటెక్ విద్యార్థులతో సంభాషించారన్నారు. ఈ సైకిల్ ర్యాలీకి మేజర్ అభినవ్‌రావత్, మేజర్ అభిజత్‌సింగ్‌లు నాయకత్వం వహించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మేజర్ అభినవ్‌రావత్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇండియన్ ఆర్మీలో మూడు రకాలుగా ఉద్యోగవకాశాలు వుంటాయని చెప్పారు. ఎలక్ట్రానిక్ విద్యార్థులకు సిగ్నల్ సిస్టమ్‌లో, మెకానికల్ విద్యార్థులకు వాహనాలు, ఆయుధాల మెయిన్‌టెనెన్స్‌లో, ఇతర విద్యార్థులకు అన్ని రంగాలలో ఉపాధి అవకాశాలు వుంటాయన్నారు. ఇండియా ఆర్మీ అంటే ప్రాంతాలు కాదు రాష్ట్రాలు కాదు మనమంతా భారతీయులమనే నినాదంతో జీవించి వుంటూ వుంటామని తెలిపారు. మీరు కూడా అదే విధంగా మెలగాలని వారి నుండి ప్రతిజ్ఞ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాలధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త బజారు వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగుమాటి

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కావలి పట్టణ కొత్త బజారులోని యువకులు ఏర్పాటు చేసిన వినాయకుడిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దర్శించుకున్నారు. కావలి పట్టణ కొత్త బజారులోని విగ్రహ కమిటీ బాధ్యులు, వ్యాపారస్తులు ఎమ్మెల్యే దగుమాటికి స్వాగతం పలికారు. ఆయనను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. విఘ్నేశ్వరుడికి ఆయనే హారతి ఇచ్చి ప్రార్థించారు. ఎమ్మెల్యే దగుమాటి జిందాబాద్, కొత్తబజారు వినాయకుడు జిందాబాద్ అంటూ యువకులు నినాదాల ఈ ప్రాంతంలో మారుమోగింది. జూనియర్ బసోట బ్యాచ్ పేరుతో 9 సంవత్సరాలుగా గణేష్ ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కమిటీ నిర్వాహకుల్ని పేరుపేరున పలకరిస్తూ వారితో సెల్ఫీ దిగి అందరిని ఆనందపరిచారు. ఈ కమిటీ బాధ్యులు నల్లూరు అశ్రిత్, ప్రియతమ్, ప్రవీణ్, అయ్యప్ప, తేజ, పవన్, పేరూరి సుమన్, తదితరులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. విష్ణాలయం వీధిలోని బంగారు, కుదవ వ్యాపారస్తులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

నలందలో ఒలంపియాడ్ పాఠశాలలో 'గ్రాండ్ పేరెంట్స్‌డే'

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కావలి పట్టణం గొల్లమూడివారి వీధిలో వున్న నలంద ఒలంపియాడ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం 'గ్రాండ్ పేరెంట్స్‌డే' వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఎంతో మంది గ్రాండ్ పేరెంట్స్ పాల్గొని మాట్లాడారు. మనవళ్లను, మనవరాళ్లను బాగా చూసుకుంటామని వారు అల్లరి చేస్తే సహిస్తూ వారు చెప్పేది వింటూ వారి తల్లిదండ్రుల నుండి చిన్న దెబ్బ అయినా పడకుండా అడ్డుకుంటున్నామన్నారు. మనవళ్లు, మనవరాళ్లు నిరుత్సాహానికి గురి కాకుండా చూస్తూ జీవితాంతం అవసరమయ్యే అనేక మంచి మాటలు బోధిస్తున్నామన్నారు. అనంతరం నలంద ఇంగ్లీషు మీడియం పాఠశాల డైరెక్టర్ యం.డి.వసీం మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, మనవళ్లు, మనవరాళ్ల మధ్య వున్న సంబంధాన్ని తెలియజేసేందుకే ఈ వేడుకలు నిర్వహించామన్నారు. వారి వల్ల పిల్లలకు ఎంతో ఉపయోగమన్నారు. వారి భవిష్యత్‌కు పునాదులుగా ఎంతో దోహదపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నలంద ఒలంపియాడ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంయుక్త సంరక్షణలో వున్న పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ

కావలి రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో వున్న పిల్లలకు మంగళవారం నిత్యావసర వస్తువులు, బియ్యం, ప్రతి నెల పోస్టాఫీసు నందు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న విశ్రాంత బిసి హాస్టల్ వెల్ఫేర్ అధికారి షేక్ ఖాదర్‌బాషా, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్.ప్రసాద్‌రావులు మాట్లాడారు. ఇక్కడ వున్న పిల్లలు ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. పిల్లల్ని దత్తత తీసుకుని సహాయం చేస్తున్న దాతలను అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ప్రతి రోజు ఆటో నడపగా వచ్చే సంపాదనలో దశమ భాగాన్ని తీసిపెట్టి కొంత ఆ భగవంతుని సేవకు, కొంత పేదలకు వినియోగించడం గొప్ప విషయమన్నారు. ఆయన బాటలోనే కుమార్తె గంగపట్నం లిఖిత నడుస్తూ సంయుక్త కళానిలయం ద్వారా ఒక అమ్మాయిని దత్తత తీసుకుని సంరక్షించడం అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి.రాజేంద్రప్రసాద్, రాధ దంపతులకు, బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్‌రావు, శకుంతల దంపతులకు, సామ్ సదాప్స్, అముద సదాప్స్ దంపతులకు, డాక్టర్ బి.సతీష్, డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె.ఆనంద్, డాక్టర్ టి.మాధవిలత దంపతులకు, డాక్టర్ పి.పార్థసారథిరాజు, డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ పి.పద్మజ, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ కె.జాన్సీ దంపతులకు, యం.నితిన్‌కుమార్, నిఖిల దంపతులకు, కూచిపూడి నాట్య గురువు లిఖితలకు ధన్యవాదాలు తెలిపారు.

నిరాశపరిచిన సమన్వయ కమీటి విచారణ

చేజర్ల సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : చేజర్ల మండలం యనమదల గ్రామంలో పంచాయితీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆర్ఒప్లాంట్ నిర్వాహణ అవకతవకల ఆరోపణలపై విచారణ చేసేందుకు నియమించబడిన పిజిఆర్ఎస్ మండల సమన్వయ కమీటి మంగళవారం నిరాశ పరిచింది.ఒ వైపు ఈ ప్లాంట్ నిర్వాహణ తీరు లోపభూయిష్టంగా పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని అసాంఘిక కార్యక్రమాలు ఆర్ఒ ప్లాంట్ వద్ద నిర్వహిస్తున్నారని గతంలో గ్రామస్తులు పలు పర్యాయాలు జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేసి వున్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటీవల ఆత్మకూరు డివిజన్ పంచాయితీ అధికారి నారాయణ విచారణ నిర్వహించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చి వున్నారు.దీంతో విచారణ సమయంలో డిఎల్‌పిఒ పంచాయితీ రికార్డులు సైతం స్వాధీన పరచుకొని వున్నారు. ఓవైపు డిఎల్‌పిఒ విచారణ నిర్వహిస్తుండడంతో ఆ విచారణ చర్యలు పూర్తి కాకముందే మండల స్థాయి సమన్వయ కమీటి అంటు ఇంచార్జి ఎంపిడిఒ విజయలలిత మంగళవారం సచివాలయంలోకి చేరుకున్నారు. అయితే అందులో కమీటి చైర్మన్‌గా చెప్పబడుతున్న చేజర్ల తహసిల్దారు కమీటి సభ్యులు స్థానిక ఎస్ఐ విచారణకు గైరు హాజరైయ్యారు.ఎస్ఐ బదులు ఎఎస్ఐ హాజరు కావడం విశేషం, తహసిల్దారు గైరు హాజరుపై పత్రికా విలేఖర్ల ఆయనను వివరణ కోరగా డిఎల్‌పిఒ విచారణలో ఉండగా సమన్వయ కమీటి విచారణ అవసరం లేదని తాను ఆకమీటికి చైర్మన్ కాదని కేవలం సభ్యుడినని తాను సెలవులో ఉన్నందున హాజరు కాలేదని వివరించారు. రికార్డులు అన్ని డిఎల్‌పిఒ దగ్గర ఉండడంతో ఇంచార్జి ఎంపిడిఒ విచారణకు వచ్చారు వెళ్లారు అన్న చందగా విచారణ సాగింది. ఈవిచారణ సమయంలో విచారణకు హాజరైన గ్రామస్తులు అలాగే గ్రామ సర్పంచ్ నోటి సుందరయ్య ఏక పక్ష విధానాలను ఆర్ఒ ప్లాంట్ కి వస్తున్నటువంటి సొమ్మును స్వాహా చేశారని సుమారు 6 సంవత్సరాల పాటు ఆర్ఒప్లాంటుకు సంబందించి రికార్డులు లేవని సంపూర్ణంగా విచారణ జరిపి పంచాయితీ సొమ్మును స్వాహా చేసిన గ్రామ సర్పంచ్‌లపైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. అందుకు సంబందించిన స్టేట్‌మెంట్ అందజేశారు.ఈవిచారణకు పంచాయితీ కార్యదర్శి ఎస్‌కె దౌలత్ హాజరైయ్యారు.

బాధిత కుటుంబానికి డాక్టర్ ప్రణీత్ ఆపన్నహస్తం



ఆత్మకూరు, సెప్టెంబర్10ప్రభాతవార్త: దర్జీగా దర్జాగా బతుకుతున్న ఆ కుటుంబానికి పెద్ద కష్టం వచ్చింది. కుటుంబ పెద్ద కి కీళ్ళవాపు వచ్చి కాళ్ళు, చేతులు పనిచేయక మంచానికే పరిమితమయ్యారు. అతని భార్య హృద్రోగ సమస్యతో బాధపడుతుందొ. దీంతో ఆకుటుంబం ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నతరుణంలో ఆత్మకూరు ఎస్.వి.ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ ప్రణీత్ ఆవన్నహస్తం అందించారు.ఏఎస్‌పేటకు చెందిన రసూల్ గతంలో దర్జీపనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అతనికి ఇటీవల కీళ్ళవాపు రావడంతో కాళ్ళు, చేతులు పనిచేయక మంచానికే పరిమితమయ్యారు. ఈ విషయాన్ని ఆత్మకూరుకు చెందిన టైలర్ రహీం డాక్టర్ ప్రణీత్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. ఆకుటుంబ సభ్యుల ఆరోగ్యంకుదుటపడేంతవరకు తమ డాక్టర్ వింజం దొరసానమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి నెలా వారికి నిత్యావసర సరుకులు అందచేస్తామన్నారు. మంగళవారం ఆ కుటుంబ సభ్యులను పిలిచి 10వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. దీంతో రసూల్ కుటుంబ సభ్యులు డాక్టర్ ప్రణీత్ ఔదార్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ వెంకటసందీప్, డాక్టర్‌కుమార్, అశోక్, టైలర్, రఫి తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో 37 వ వినాయక చవితి మహోత్సవాలు

కలువాయి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలకేంద్రమైన కలువాయిలో యడ్ల రామయ్య రైస్‌మిల్లు సెంటర్‌వద్ద ఏర్పాటు చేసి వుండే గణపతి మండపం వద్ద 37 వ వినాయక చవితి మహోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం మహోత్సవాలలో బాగంగా 5 రోజులు పాటు నిర్వహించే వేడుకలలో మంగళవారం స్వామి వారి మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ఇందులో బాగంగా వాస్తు మండపారాధన, గణపతి పూజా,స్వస్తివాచకం, గణపతి,లక్ష్మీగణపతి, హోమపూజా కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామ సంరక్షణార్థం హోమ పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.మధ్యహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ,సాయింత్రం భజన కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు

నెల్లూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : ధాన్యం కొనుగోళ్లలో రైతులు నష్టపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తక్కువ కాకుండా ధాన్యాన్ని విక్రయించుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో రైతులు, ధాన్యం ట్రేడర్లు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బయట రాష్ట్రాల వారు జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో స్థానికంగా ఉన్నటువంటి ట్రేడర్లు కుమ్మక్కై ఇతర రాష్ట్రాల ట్రేడర్లను రానీయకుండా చేసి, ధర పతనానికి కారణమైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర పలికిన ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు విషయమై ధర గురించి ప్రతి రోజు పర్యవేక్షణ ఉంటుందన్నారు. రాబోయే వారం రోజుల్లో జిల్లాలో వర్షపాతం నమోదయ్యే అవకాశం లేదని వాతావరణ శాఖ తెలిపినందున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, రైతు సంఘాల నాయకులు ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళం అందజేసిన మహేష్

కందుకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : విజయవాడ వరదల కారణంగా నష్టపోయిన వారిని ఆదుకునేందుకు పలువురు విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గుడ్లూరు మండలం దుప్పలం పాడు గ్రామానికి చెందిన గొట్టిపాటి మహే శ్వరరావు(మహేష్ ట్రేడర్స్) వరద బాధితుల సహాయ నిధికి రూ.10వేలు రూపాయల చెక్కును తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన మహేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకుమాను మాధవరావు తదితరులు ఉన్నారు.

వినాయకుడిని దర్శించుకున్న దర్శి పట్టణ మాజీ అధ్యక్షులు

కందుకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : పట్టణంలోని కొత్తపాలెం కృష్ణ బలిజసంఘం యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా నాల్గో రోజు మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కృష్ణబలిజ సంఘం వారు ఎంతో భక్తిశ్రద్ధలతో ఐక్యమత్యంగా కలిసి వినాయకుడిని ఏర్పాటు చేసుకొని ఘనంగా పండుగను నిర్వహించుకుంటున్నారని అన్నారు. తమ సొంత నిధులతో కలిసికట్టుగా తారతమ్యాలు లేకుండా రాముల వారి దేవస్థానంను నిర్మించుకొని వారి వారి కార్యక్రమాలను నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారి అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం ఎప్పుడు వారికి తోడుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బలిజ సంఘం కమిటీ నిర్వాహకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దగదర్తి గ్రీన్ అంబాసిడర్లకు ఘనసత్కారం

దగదర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : దగదర్తి మండలంలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు విజయవాడలో వరద బాధితులకు సేవలందించినందుకు వారిని సత్కరించారు. వారు దగదర్తి మండలం నుండి విజయవాడ వెళ్లి తిరిగి రావడంతో దగదర్తి ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఎంపిడివో సి.హెచ్.శ్రీదేవి, విస్తరణాధికారి జి.గోపిల చేతుల మీదుగా గ్రీన్ అంబాసిడర్లను దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండివో కార్యాలయ సిబ్బంది, సచివాలయ, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైలవరం నియోజకవర్గంలో కందుకూరు ఎమ్మెల్యే

వలేటివారిపాలెం సెప్టెంబరు 10, ప్రభాతవార్త : విజయవాడ వరద బాధితుల సహాయకచర్యల్లో బాగంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావును మైలవరం నియోజకవర్గంకు కేటాయించారు.కందుకూరు నుంచి విద్యుత్,పారిశుధ్యకార్మికులతో పాటు ఆయన పలువురు కార్యకర్తలుతో కలిసి మంగళవారం వరద బాధితులుకు పునరావాస చర్యలును చేపట్టారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆయన మంత్రులు దోలా బాలవీరాంజనేయులుస్వామి,వసంతకృష్ణప్రసాద్,నాదెండ్ల మనోహర్‌లతో కలసి నియోజకవర్గపు సహాయకచర్యల్లో బాగంగా గొల్లపూడి వంతెన, జక్కంపూడి కాలనీల్లో పర్యటించారు .నష్టపరిహారం త్వరలో అందచేస్తామని భరోసా ఇచ్చారు.విజయవాడ కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న సమీక్షా సమావేశం అనంతరం మంత్రి లోకేష్‌ను,ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. కందుకూరు నుంచి వెళ్లిన కార్యకర్తలు కొల్లూరి కొండయ్య,నేలపాటి శ్రీహరి, షేక్ రఫీ తదితరులును లోకేష్‌కి పరిచయం చేశారు.ఈ సహాయ చర్యలు నిమిత్తం ఎమ్మెల్యే ఇంటూరి మూడు రోజులుపాటు అక్కడే ఉండి బాధితుల సేవాకార్యక్రమంలో పాల్గొన నున్నారు.ఈ సహాయకచర్యల్లో విద్యుత్ డీఈలు విజయకుమార్, రాఘవేంద్రరావు,ఏఈలు టి.మధుబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య తగ్గకుండా చూడండి; యంపిడిఓ రంగ సుబ్బరాయుడు

కలిగిరి,శప్టెంబర్10, ప్రభాతవార్త;ఉపాది హామీ పనుల్లో ఎక్కడా కూలీలు తగ్గకుండా చూడాల్సిన భాద్యత మేట్లపై, ఏపిఓపై ఉందని కలిగిరి యంపిడిఓ రంగసుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం యంపిడిఓ కలిగిరిలో ఉపాదికూలీలు పనులుచేసే ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు.ఈసందర్భంగా పనిచేసే విదానం, కూలీల మష్టర్లు, మెజర్మెంట్లు, ఫీల్డ్‌సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పనుల వద్ద ఎలాంటి ఇబ్బందులు వచ్చినా శిబ్బంది చూసుకొని కూలీలకు ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలన్నారు.అదేవిధంగా మండలంలో జరుగుతున్న ఉపాదిపనులపై ఎపిఓను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాదిపనులు ప్రజలకు ముక్యంగా రైతులకు ఉపయోగపడేవిదంగా చేయాలన్నారు. గ్రామాలనుండి పిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిదులతో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని యంపిడిఓ సూసించారు. ఈకార్యక్రమంలో ఏపిఓ శ్రీనివసులు ఫీల్డ్‌సిబ్బంది పాల్గొన్నారు.

అత్యుత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా గీతాంజలి విద్యార్థిని ఎంపిక

కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలోని ఫైనల్ ఇయర్ ఈసీఈ విద్యార్థిని బి. నిరీహా జేఎన్‌టీయూ అనంతపురం స్థాయిలో అత్యుత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా ఎంపికై జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ డాక్టర్ పి. సుదర్శన్‌రావు చేతుల మీదుగా అవార్డు స్వీకరించి తమ కళాశాల పేరు ప్రతిష్టతలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ఆ విద్యార్థినికి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు కేవలం బోధనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. మురళీకృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల అనంతపురం జేఎన్‌టీయూ పరిధిలోని ఐదు జిల్లాల ఎన్ఎస్ఎస్ విభాగంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. తమ విద్యార్థిని బి. నిరీహా కర్ణాటక రాష్ట్రంలోని దార్వాడ్‌లో జరిగిన జాతీయ యువజనోత్సాల్లో పాల్గొందని, అదేవిధంగా హైదరాబాద్‌లో జరిగిన జాతీయ సమగ్రతా శిబిరంలో పాల్గొని తన ప్రతిభ చాటిందన్నారు. అవార్డు గ్రహీత నిరీహా మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వహిస్తున్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు తమకు స్ఫూర్తిని, ఉత్తేజాలను అందించి ఈ అవార్డు గెలుచుకోవడానికి కళాశాల ప్రోత్సాహం, సహాయ సహకారాలు దోహదం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి. శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

చౌకడిపోపై విజిలెన్స్ దాడులు 85 వేల విలువచేసే బియ్యం,చక్కర సీజ్

కోవూరు సెప్టెంబర్ 10ప్రభాతవార్త : కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం గ్రామంలో ఎఫ్‌పి షాపు పై మంగళవారం సాయింత్రం విజిలెన్స్ సిఐ పెంచలరెడ్డి,విజిలెన్స్ తహసిల్దారు జిఎస్ కృష్ణ ప్రసాద్‌లు ఆఖస్మికంగా దాడులు చేపట్టారు.ఈ సందర్భంగా షాపులో లెక్కల కంటే ఎక్కువగా ఉన్న 1516 వందల కిలోల బియ్యం, 117 ప్యాకిట్ల పంచదార అధికంగా ఉన్నట్లు గుర్తించారు.వీటి విలువ సుమారు 85 వేలు ఉంటుందని విజిలెన్స్ అధికారి పేర్కున్నారు.ఈ మేరకు ఈ షాపుపై 6 ఎ కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సిఐ తెలిపారు. ఆదాడులలో గ్రామ రెవిన్యూ అధికారి రమేష్ తదితరులుపాల్గొన్నారు.

మంచి పౌష్టికాహారంతో..మంచి ఆరోగ్యం

రాపూరు,సెప్టంబరు10ప్రభాతవార్త : మంచి పౌష్టికాహారం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ తెలిపారు. మండల కేంద్రమైన రాపూరులోని కోత్తపేట అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ సూపర్‌వైజర్ ధనమ్మ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్స వాలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహార విశిష్టతను తెలియ చేశారు. ప్రతి ఒక్కరు మంచి పోషక విలువులు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు.పెరటి చెట్ల పెంపకం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వున్న ఆహారపదార్థలను పోందవచ్చని చెప్పారు.అనంతరం తక్కువ ఖర్చుతో తయారు చేసిన పోష్టికాహారాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, స్వర్ణలత, కల్పన,జాకీరా పలువురు గర్భవతులు,బాలింతలు,చిన్నారుల తల్లితండ్రులు వున్నారు.

జి.ఓ నెం.85కి వ్యతిరేకంగా నల్లభ్యాడ్జీలతో విధులకు వైద్యులు

వేపినాపి(రాపూరు),సెప్టంబరు10ప్రభాతవార్త : మండలంలోని వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు జిఓ నెం.85కి వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి బుదవారం విదులకు హజరైనారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వి.వివిస్ ధర్మేంద్ర,డాక్టర్ ప్రమీలా రాజకుమారి, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు శాపంగా మారిన జిఓ నెం.85కి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైమరి హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోషియేషన్ పిలుపు మేరకు నల్లబ్యాడ్జీలు ధరించి విదులకు హాజరైనట్లు తెలిపారు. జిఓ నెం. 85 ద్వారా తమ మూడేళ్ల సర్వీసుకు అర్థం లేకుండా పోయిందన్నారు. ఇలా అకస్మాత్తుగా జిఓను మార్చడంఅన్యాయమని,ఇది తమ వృత్తి ప్రగతికి తీవ్ర నష్టం చేకూర్చుతుందన్నారు. గత రెండు నెలలుగా ఈ జిఓను రద్దుచేయమని అధికారులకు శాసనసభ్యులకు వినతి పత్రాలు సమర్పించినప్పటికి ప్రయోజనం లేదన్నారు. కోవిడ్ 19 సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవలు చేసినప్పటికి ఈ జిఓ ద్వారా తమకు పీజి అవకాశాలు తగ్గించడం అన్యాయమన్నారు. ఇది గ్రామీణ గిరిజన ప్రాంతాలలో సేవలను ప్రభావితం చేస్తుందని వారు తెలిపారు.

మంచి పౌష్టికాహారం ద్వారా..మంచి ఆరోగ్యం

పోకూరుపల్లి(రాపూరు),సెప్టంబరు10ప్రభాతవార్త : మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం లభిస్తుందని వేపినాపి సెక్టార్ ఐసిడిఎస్‌సూపర్‌వైజర్ సౌజన్య తెలిపారు. పౌష్టికాహార మాసోత్స వాలలో బాగంగా బు

నెల రోజుల్లోగా మెరుగైన నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం

బిట్రగుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త బోగోలు మండలంలోని అన్ని గ్రామాలకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచనలు, సలహాల మేరకు నెల రోజుల్లో విద్యుత్ సమస్యలన్ని పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన విద్యుత్‌ని అందిస్తామని మండల ట్రాన్స్‌కో ఎఇ నాగూర్‌వల్లి తెలిపారు. స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయంలో ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు లూజ్ లైన్లు, లోవోల్టేజిని తీర ప్రాంతంలో అన్ని గ్రామాలలో సమస్యల్ని పరిష్కరించుకుంటూ వచ్చామన్నారు. 120 దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలలో 40 కొత్తగా అమర్చామని మిగిలిన 80 అమర్చే పనిలో సిబ్బంది నిమగ్నమై వున్నారన్నారు. గతంలో కావలి నుండి 33 కెవి విద్యుత్ సరఫరా బోగోలు మండలానికి వస్తూ వుండేదని అయితే అటవీ ప్రాంతం కావడం సిబ్బంది వెళ్లలేని ప్రాంతం కావడంతో కొత్తగా దగదర్తి నుండి 33 కెవి లైన్ ద్వారా బిట్రగుంటకు విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. లోవోల్టేజి అధికంగా వున్న విశ్వనాధరావుపేటతో పాటు మరికొన్ని గ్రామాలలో వాటికి అవసరమైన పరికరాలను కొత్తగా ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సమావేశంలో లైన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజిలలో సెల్ఫ్ ఫైనాన్స్ పద్ధతిని ఉపసంహరించుకోవాలి

బిట్రగుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త రాష్ట్రంలోని మెడికల్ కాలేజిలలో గత ప్రభుత్వం జులై నెలలో విడుదల చేసిన 107,108 జీవోల ప్రకారం సెల్ఫ్ ఫైనాన్స్ కింద 50 శాతం సీట్లు కేటాయించే ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేకల వెంకట రమణయ్య రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం జారీ చేసిన ఈ జీవోలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నదని ఆయన గుర్తు చేశారు. ఈ జీవోల ప్రకారం సెల్ఫ్‌ఫైనాన్స్ కింద ఒక్కొక్క విద్యార్థి నుండి సంవత్సరానికి 12 లక్షల రూపాయలు, ఎన్ఆర్ఐ కేటగిరిలో ఒక్కో విద్యార్థి నుండి 20 లక్షలు వసూలు చేసి వారికి విక్రయిస్తున్నారన్నారు. దీనివల్ల ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సీట్ల కేటాయింపులో అన్యాయం జరుగుతుందని దేశంలో ఎక్కడా లేని విధంగా గత ప్రభుత్వం రాష్ట్రంలో ఈ ఉత్తర్వులు అమలు చేశారన్నారు. గతేడాది 17 కొత్త మెడికల్ కాలేజిలను మంజూరు చేసి ఈ విద్యా సంవత్సరంలో ఐదు మెడికల్ కాలేజిలను ప్రారంభించారని వీటి నిర్మాణ వ్యయంతో 60 శాతం కేంద్ర ప్రభుత్వం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. మిగిలిన మెడికల్ కాలేజిలను కూడా సత్వరమే ప్రారంభించాలని ఆయన కోరారు.

పౌష్టికాహారంతో రక్తహీనత లేకుండా చేయవచ్చు

బుచ్చి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త మండలంలోని కోవూరు ప్రాజక్టులోని రేబాల అంగన్‌వాడీ సెక్టార్‌లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమం సూపర్‌వైజర్ ఉమా నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మాతా,శిశు మరణాలు,రక్తహీనత, మానసిక రుగ్మతలు, బరువు తక్కువ పిల్లలలో పోషకాహారలోపాలు నిర్మూలించడానికి తాజా కూరగాయలు,ఆకుకూరలు,చిరుధాన్యాలు,తాజా పండ్లుతీసుకోవాలని సూచించడమైనది. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో అందించే బాల సంజీవిని కిట్టు, గుడ్లు ,పాలు, కచ్చితంగా గర్భవతులు బాలింతలు తీసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని అన్నారు. " పోషణ భీ,పడాయి భీ" కార్యక్రమం లో ఆడపిల్లలందరికి చదువు చాలా ముఖ్య మైనవని తెలిపారు. 6 మాసాల నుండి 3 సంవత్సరాల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రంలో అందించే బాలామృతం తినిపించడం వలన బరువు తక్కువ పిల్లలు బరువు పుంజుకొని ఆరోగ్యంగా తయారౌతారని ఆమె సూచించారు. ఎఎన్ఎం ప్రశాంతి, అంగన్ వాడీ కార్యకర్తలు అనితా,టి అనీలమ్మ, షేక్ షమీమ్, సిహెచ్ భారతీ,ఎస్‌కె ఆఫ్రీన్, ఆశావర్కర్లు కె .జయలక్ష్మీ. గర్భవతులు,బాలింతలు ,తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం ఏపి సిఎం సహాయనిధికి ఎస్ఈఐఎల్ ఎనర్జీ

ముత్తుకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త భారతదేశంలో అతి పెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 50 లక్షలు విరాళంగా అందజేసారు. విజయవాడలో ఇటీవల సంభవించిన వరద బాధితులను ఆదుకోవడానికి ఈ నిధులను ఇచ్చింది. సంస్థ ప్రతినిధులు బ్రిగేడియర్ జిఎన్ రఘురామ్ (అడ్మిన్ హెడ్), ఆల్బర్ట్ డేవిడ్ పీటర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో చెక్కును అందించారు. ఈ సందర్భంగా కంపెనీ సిఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ విజయవాడలో వరదలు సృష్టించిన విధ్వంసానికి తాము విచారం వ్యక్తం చేస్తున్నామన్నారు. వరద ప్రభావితమైన వారి జీవితాల్లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి రాష్ట్ర పరిపాలన యంత్రాంగం చేస్తున్న కృషికి మా వంతు సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.

వేములపాటి కుటుంబానికి వైసిపి యువనేత ఆర్థికసాయం

వింజమూరుసెప్టెంబర్10 ప్రభాతవార్త :వింజ మూరు మండలం గుండె మడకల గ్రామానికి చెందిన వేములపాటిమహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెం దిన విషయం తెలిసిందే. కాగా వేములపాటి మహేష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గుండెమడకల వైసిపి యువనేత చీమల జయరామిరెడ్డి 10వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి ఆర్థికసాయమందించినందుకు మహేష్ భార్య వేములపాటి శిరీష కృతజ్ఞతలు తెలిపారు. జయరామిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబమైన వేములపాటి మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం బాధాకరమని , మహేష్ మృతితో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, గర్భవతిగా ఉన్న భార్య దిక్కులేనివారయ్యా రన్నారు. అలాంటి కుటుంబానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయమందచేసి ఆదుకోవాలని కోరారు. వైసిపి నాయకులు చీమల బలరా మిరెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి , స్థానిక నాయకులు ఏలేశం ఉదయభాస్కర్‌రెడ్డి, తగెల రమణయ్య , కిన్నెర అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

104 ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం దేవిస్‌పేట నందు నిర్వహిస్తున్న 104 ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య సందర్శించి రికార్డులు పరిశీలించారు. 104 వాహనం ద్వారా వైద్య శిబిరానికి వచ్చే డాక్టర్లు వైద్య సిబ్బంది టైమింగ్ పాటించాలని, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు, గర్భవతులు, బాలింతలకు ఆరోగ్య సేవలు అందించే క్రమంలో మంచిగా కేర్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ బ్రహ్మేశ్వరనాయుడు, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ నవీన్, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకరరావు, 104 ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్స్ రమా, సతీష్‌బాబు, 104 వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవాను విజయవంతం చేయాలి



కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 14వ తేది నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టనున్న స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులు ఈ నెల 14 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టనున్న ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి రోజూ చేపట్టనున్న కార్యక్రమం వివరాలను అందించిందని, దీని ప్రకారం గ్రామాల్లో ప్రజలకు సేవలు అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేసేందుకు వచ్చిన ఇటువంటి మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి పలు సూచనలు చేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

సామాజిక సేవలోనూ.. పగుడుపాడు సొసైటీ - 61 యూనిట్ల రక్తం అందజేత

కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : సొసైటీ అంటే కేవలం రైతులకు రుణాలు అందించే సంస్థగా కాకుండా సామాజిక సేవలోనూ ఆదర్శంగా నిలిచి జిల్లాలోనే పడుగుపాడు సహకార పరపతి సంఘం మంచి పేరు సంపాదించుకుందని జిల్లా సహకార శాఖ అధికారి జి. గుర్రప్ప అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, యువత చెడువాసాలకు లోను కాకుండా ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. రిజిస్ట్రార్ యలమందరావు మాట్లాడుతూ రక్తదానం చేస్తే శరీరం బలహీన పడిపోతుందని అపోహ ఉందని, అది సరికాదన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా ఆయన యువతకు పిలుపునిచ్చారు. మహాజన సభ సందర్భంగా ఇటువంటి సామాజిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి కట్టా సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీఎల్‌సీవో సుభాషిణి, రెడ్‌క్రాస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు గునుపాటి ప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, రైతు నేతలు విజయసాయిరెడ్డి, అనూప్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీలు అందిస్తున్న సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని నందలగుంట అంగన్ వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా గర్భవతులకు , బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతుల్లో రక్తహీనత నివారించడానికి తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవడమే కాకుండా ఐరన్ పోషకాలు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని, తల్లిదండ్రులు ఈ సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం సూపర్‌వైజర్ రాధిక గర్భవతులకు, బాలింతలకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రుక్మిణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

వైభవంగా అన్నదానం

కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కోవూరు పట్టణంలోని టీఎన్‌సీ కళాశాల యూత్ ఆధ్వర్యంలో మంగళవారం భారీస్థాయిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌సీ యూత్ సభ్యులతో పాటు చుటుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొనసాగుతున్న పౌష్టికాహార మాసోత్సవాలు

జలదంకి,సెప్టంబర్10,ప్రభాతవార్త ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు జలదంకి మండలంలోని అంగన్‌వాడి కేంద్రాలలో కొనసాగుతున్నాయి.ఈక్రమంలో మంగళవారం జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో ఈకార్యక్రమం నిర్వహించారు.సూపర్‌వైజర్ హైమావతి పాల్గొని గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహార విశిష్టతను గూర్చి సోదాహరణంగ వివరించారు.చిరుదాన్యాలువాడడం వలన కలిగే ప్రయోజనాలగూర్చి గర్భిణీ స్త్రీలకు,కిషోరబాలికలకు.బాలింతలకు అవగాహన కల్పించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారఅందిస్తున్న సేవలను వివరిస్తూ, ఆకు కూరల వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు.రక్తహీనత దరిచేరనీయ కుండ తగు జాగ్రత్తలు తీసుకొంటు క్రమం తప్పక ప్రాదమిక ఆరోగ్యకేంద్రాలకు వెళ్ళి వైద్యులచే పరీక్షలు చేయించుకుంటు వారు సూచించిన మేరకు నడుచుకోవాలని అన్నారు.గర్భధారణ సమయంలో పౌష్టికాహారం తీసుకుంటే బేబిలు కూడా ఆరోగ్యంగ వుంటారన్నారు.కావున అందరు అంగన్‌వాడీలలో అందించేపౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిర్వహణా కార్యకర్త ఎం శాంత,జలదంకి ఎస్‌సిహెచ్ కేంద్ర కార్యకర్త ఎం విజయ,గమళ్ళపాళెం సెంటర్ కార్యకర్త ఆర్ పద్మ,జలదంకి ఎస్‌టికార్యకర్త పి సుగుణ పాల్గొన్నారు.

రెండున్నర లక్షలు పలికిన వినాయకుని లడ్డు

వరికుంటపాడు,సెప్టంబర్ 10,ప్రభాతవార్త : గణేష్ ఉత్సవాలలో భాగంగ నిర్వహించిన వినాయకుని లడ్డు వేలంపాటలో మండలంలో సోమవారం రాత్రి గొల్లపల్లి ఎస్‌టి కాలని విగ్రహ లడ్డును లోకసాని నవీన్‌కుమార్ రెండున్నర లక్షకు దక్కించు కున్నారు.ఆయన వ్యాపారరీత్యా బెంగుళూరులో స్థిరపడి గణనాదునిపై భక్తితో వేలంలో పాల్గొన్నారు.ఈక్రమంలో అద్యధిక దర అయిన లడ్డు పాటపాడారు. ఆయనకి ఆలయ కమిటి నిర్వాహకులు లడ్డును తలపైవుంచి ఊరేగింపుగ నివాసానికి తరలించారు.అలాగే కలశంను బత్తుల మహేంద్ర 56వేల రూపాయలకు వేలంలో దక్కించు కున్నారు.అమితమైన దైవభక్తితో పోటాపోటీగ లడ్డు వేలంపాట,కలశం వేలంపాటకు భక్తులు పోటీపడి మండలంలోనే అత్యధిక ధర పలికింది

కొండారెడ్డిపల్లి గణేషుని లడ్డు ధర లక్షా ఇరవైవేలు

వరికుంటపాడు,సెప్టంబర్10,ప్రభాతవార్త:మండలంలోని జి కొండారెడ్డిపల్లి గ్రామ సెంటర్‌లో వైభవంగ జరిగిన గణేష్ ఉత్సవాలలో మంగళవారం నిర్వ హించిన లడ్డు వేలంపాటలో లక్షా ఇరవైవేలకు కుమ్మిత నరేందర్‌రెడ్డి,కాశిరెడ్డిలు దక్కించుకున్నారు.కలశంను ముట్లుకుందు శ్రీనివాసులరెడ్డి 35వేల రూ పాయలకు దక్కించుకున్నారు.ఉత్సవాలు వైభవంగ నిర్వహించి ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు,సాంస్కృతికకార్యక్రమాలు నిర్వహించారు.ఇతర రాష్ట్రాలలో స్థిరపడిన వారు సైతం గ్రామానికి చేరుకొని ఉత్సవాలలో పాల్గొనడంతోపాటు సందడి వాతావరణం నెలకొంది.

జక్కేపల్లిగూడూరులో పౌష్టికాహార మాసోత్సవాలు

బిట్రగుంట,సెప్టంబర్10,ప్రభాతవార్త:బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో కావలి ఐసిడిఎస్ సిడిపిఒ సౌజన్య హాజరై మాట్లాడుతు తల్లులు,పిల్లలు బలవర్ధకమైన ఆహారాన్ని సమపాళ్ళల్లోతీసుకోవడంద్వార తల్లి, బిడ్డలకు శ్రేయస్కరమన్నారు.ఆకుకూరలు,చిరుదాన్యాలద్వార పోషకాహార లోపాన్ని తగ్గించవచ్చని దీని ద్వార గర్భంవతులు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనీయవచ్చున్నారు.ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ కెకోటేశ్వరి, సుప్రజ,మహిళా సంరక్షణా కార్యకర్తలు,ఆశాలు అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీయాలి

కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం ఇనమదుగు గ్రామంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ప్రతి నెల విద్యార్థుల యొక్క బరువు, ఎత్తు, తప్పనిసరిగా సంబంధిత రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. అదేవిధంగా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించడమే కాకుండా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

రైల్వే ప్లాట్ ఫామ్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త నెల్లూరు రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ వెయిటింగ్ హాల్ దగ్గర గుర్తు తెలియని సుమారు 55 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి మరణించి ఉండడాన్ని మంగళవారం ప్రభుత్వ రైల్వే పోలీసులు గుర్తించారు. ఆరోగ్యం సరిగా లేక మరణించినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుడు క్రీమ్ రంగు ఫుల్ హ్యాండ్ షర్ట్, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్ఐ జి. మాలకొండయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు , సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

దొంగ రిజిస్ట్రేషన్‌లు రద్దుచేసి ఆదుకోండి

బిట్రగుంట,సెప్టంబర్10,ప్రభాతవార్త:బోగోలు మండలం అల్లిమడుగు గ్రామం లో సర్వేనంబర్ 840-1లో 8.80ఎకరాల పట్టా భూమిలో30 కుటుంబాలకు సంబందించిన నివాసాలకు సంబందించి దొంగ రిజిస్ట్రేషన్‌లు చేశారని వాటిపై రెవిన్యూ యంత్రాంగం సమగ్ర విచారణజరిపి రద్దుచేయాలని కడనూతలకు చెందిని పైడి ప్రసాద్ డిమాండ్‌చేశారు.బోగోలులో మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతు ఈసర్వేనంబర్‌లలోబొంతరాయి గనులు కొంతమేరకుపోగ మిగిలిన స్థలాలలో 30కుటుంబాలు నివాసాలు ఏర్పాటుచేసుకున్నారని గతంలో ఎప్పుడో మృతిచెందినవ్యక్తి 2017లో భూమి అమ్మినట్లు కొందరు వ్యక్తులు రికార్డు తారుమారుచేసి దొంగ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేశారన్నారు.అందులో బొంతరాయి గనులను కూడా పూడ్చి ఎలాంటి అనుమతులు లేకుండా క్రమ విక్రయాలు జరుపుతున్నారన్నారు.ఋణాలకోసం బ్యాంక్‌లకు వెళితే మీనివాసస్థలాలు మీపేరుతో లేవని ఋణాలు నిరాకరించారన్నారు.ఈకుంభకోణంపై జిల్లా కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి భాదిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్‌చేశారు.

ఉల్లాసంగా ఉత్సాహంగా ఉట్టికొట్టే కార్యక్రమం

కలిగిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త ; వినాయక చవితిని పురస్కరించుకొని పల్లెల్లో సందడి తగ్గడం లేదు. ఒక పక్క అన్నదానాల్లో పోటీ పడుతుంటే మరోపక్క మండపాల వద్ద ఉట్టికొట్టే కార్యక్రమంతో యువత ఉర్రూతలూగుతుంది.ఉట్టికొట్టే కార్యక్రమానికి యువతీ యువకులు, చిన్నలు ,పెద్దలూఅందరూకలిసి ఆనందాల మద్య జరుపుకుంటున్నారు.శనివారం నుండి సోమవారం వరకు వరస వలవులు రావడంతో ఎక్కడెక్కడ ఉన్న యువతంతాపల్లెబాట పట్టింది. అందరికీ దేవుడైన వినాయకుడు ప్రజలచేత వేనోళ్ల కీర్తిన బడుతున్నారు. ఈపండుగకు యువత ముందు వరసలో ఉండడందీనికి పెద్దలు సైతం ఎదురు చెప్పక పోవడంతో పల్లెల్లో ఎక్కడా లేని సంతోషాలు వెల్లి విరుస్తున్నాయి.

ఫణిరాజు ఆధ్వర్యంలో అన్నవితరణ

నెల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త-వైద్యం వినాయక చవితి ఉత్సవాల్ని పురస్కరించుకుని మంగళవారం ఝాన్సీ రాణి సెంటర్లో ఉన్న(ఓల్డ్ జడ్పీ ఆఫీస్) తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు యాకశిరి ఫణిరాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నవితరణ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర సెల్స్ కన్వీనర్ పి.సురేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, బీజేపీ రూరల్ ఇన్‌ఛార్జీ మండల ఈశ్వరయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేషన, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వై.ఫణిరాజు, బీజేపీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణ, జయకృష్ణ, మారం కృష్ణ, మండప నిర్వాహకులు వై.మధు, అశోక్, శివారెడ్డి, వినోద్, సత్య, లఖాన్, పవన్, జస్వంత్, సంజయ్, ఝాన్సీ రాణి సెంటర్ నందు స్థానికులు పాల్గొన్నారు.

పేదలకు ఇచ్చిన లేఅవుట్లలో వెంటనే ఇల్లు నిర్మించాలి

ఉలవపాడు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ఉలవపాడు మండలం కరేడు గ్రామ పంచాయతీ పరిధిలో హౌసింగ్ కాలనీ లేఅవుట్లను మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిణి ఎన్.విజయ మంగళవారం సందర్శించారు. అనంతరం కరేడు సచివాలయంలో హౌసింగ్ కాలనీలో ఇల్లు కట్టని వారిని గుర్తించి వారితో ఆమె మాట్లాడారు. ఇళ్ల నిర్మాణ పనులు వెంటనే ప్రారంబించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరికి ఇళ్ల నిర్మాణానికి రూ.1,80,000 విలువైన గృహ నిర్మాణ సామాగ్రి ఇవ్వడంతో పాటు ఇల్లు కట్టుకున్న వారికి మంచినీటి సౌకర్యం, ఇంటింటికి కుళాయి కూడా వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గౌస్ భాషా, ఏపీవో వెంకటేశ

పౌష్టికాహారం గర్భవతులకు,బాలింతలకు చాలా కీలకం

బుచ్చి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారం చాలా కీలకమైనదని అర్బన్‌వైద్యాధికారి డాక్టర్ ఎస్.మనోజ్ సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని బెస్తపాళెంలో అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ శకుంతల నేతృత్వంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడారు.పౌష్టికాహారం వల్ల లాభాలను ఆయన వివరించారు. గర్భవతులకు రక్తహీనత రాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో బాలామృతం, గుడ్లు పౌష్టికాహారం అందిస్తున్నారని దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను డాక్టర్లు పరిశీలించి అంగన్‌వాడీ కార్యకర్తలను అభినందించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ విష్ణు, మహిళా పోలీస్ వై .లక్ష్మీ, ఎఎన్ఎం సిహెచ్.శివలక్ష్మీ, బెస్తపాళెం, బుచ్చి బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు సిహెచ్,సిందూర, పి.సుమలత, కె.సుబ్బమ్మ,బి.వాసవి, సిహెచ్.సుప్రజ, వై.జాన్సీ, ఆశావర్కర్లు సునంద,శ్రీదేవి, నాగేశ్వరీ గర్భవతులు,తల్లిలు పాల్గొన్నారు.

వరదభాదితులకు వేమా దంపతుల విరాళం

నంగం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయంగా వేమా మల్లికార్జునరావు దంపతులు 11,111 రూపాయాలు చెక్కును తహసిల్దారు సోమ్లానాయిక్ అందజేశారు.ఈ సందర్భంగా తహసిల్దారు వేమామల్లికార్జునరావు దంపతులును అభినందించారు. ఇలాంటి దాతలు వరదబాధితులను మరింతగా ఆదుకోవాలని తహసిల్దారు కోరారు.

వైభవంగా గణపతి హోమం

బుచ్చి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని చాముండేశ్వరీదేవి వీధిలో మిత్రమండలి వారు నెలకొల్పి ఉన్న వినాయకుడి విగ్రహం వద్ద వైభవంగా గణపతి హోమం నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ హోమాన్ని నిర్వహించారు. హోమం పూర్తి అయిన తరువాత పూర్ణాహుతి చేశారు. ఈ కార్యక్రమంలో చోళం వెంకయ్య,మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

బుచ్చి నగరంలో స్పెషల్ శానిటేషన్

బుచ్చి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో వర్షాకాలం దష్టిలో వుంచుకొని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది నిర్వహణలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈడ్రైవ్‌లో భాగంగా నగరంలో సైడ్ డ్రైన్స్ శుభ్రంగా ఉంచడం , అలాగే త్రాగునీరు సరఫరా నిరంతరం పర్యవేక్షించడం ,పైప్‌లైన్లు లీకేజిలు లేకుండా చూడడం ,దోమలు ప్రబలకుండా ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం,డోర్‌టుడోర్ చెత్త సేకరణ,బ్లీచింగ్ పిచికారి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అలాగే మురుగు నిలువ ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ దోమల మందు స్ప్రే,వెవికల్‌ఫాగింగ్ చేయడం వంటి పనులు నిరంతరం కొనసాగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శానిటేషన్ 5 మంది,సూపర్‌వైజర్స్,86 మంది శానిటేషన్ సిబ్బంది,1 వెవికల్ ఇంచార్జి, త్రాగునీరు, 2 సూపర్‌వైజుర్లు, 10 మంది వర్కర్లు, పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పారిశుద్ధ్య అవగాహన కలిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలు నీటిని కాచి వడబోసిన తరువాత త్రాగడం మంచిదని అన్నారు. బుచ్చి నగరపాలక పంచాయితీలోని ప్రజలు ఈ సీజన్‌లో అవగాహనతో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.

కావలి రూరల్ మండల వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి

కావలి రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కావలి రూరల్ మండలం ఆనెమడుగు పంచాయతీలోని కట్టకిందపాళెం, ఆనెమడుగు, మొండిదిన్నెపాళెం గ్రామాల్లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు తుళ్ళూరు సురేష్, గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సర్వాయపాళెంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొన్నారు. టిడిపి నేత కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కావలి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు గౌడ్, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దైవత్వంతో కూడిన కైలాసాన్ని తలపించేలా చూపించిన మలిశెట్టి అద్భుత సృష్టి

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : దైవత్వంతో కూడిన కైలాసాన్ని తలపించేలా గణనాధుని ప్రాంగణం మహాద్భుతంగా తీర్చిదిద్దిన టిడిపి నేత మలిశెట్టి అద్భుత సృష్టి ఇదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కావలి కలుగోళ శాంభవి ఆలయ ప్రాంగణంలో ప్రారంభించిన గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయనకు మేళతాళాలతో మలిశెట్టి దంపతులు, ఉత్సవ కమిటీ సభ్యులు భారీ స్వాగతం పలికారు. దుశ్శాలువతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తుల నడుమ 20 అడుగుల వినాయక విగ్రహాన్ని ఆయన దర్శించుకున్నారు. స్వామి వారికి ఆయన స్వహస్తాలతో హారతి ఇచ్చారు. వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. కావలి పట్టణానికే తలమానికంగా స్థానిక మానస సెంటర్‌లో కలుగోళ శాంభవి ఆలయ ప్రాంగణంలో గణనాధుని ప్రాంగణం అత్యంత అద్భుతంగా దైవత్వం ఉట్టి పడేలా రూపొందించడం మలిశెట్టికే దక్కిందన్నారు. 20 అడుగుల భారీ గణనాధుని విగ్రహం ఎంతో ముచ్చటగా అందరిని ఆకర్షించేలా వుందన్నారు. భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి ఈ వేడుకలలో పాల్గొని విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడిని దర్శించుకోవడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. కైలాస పర్వతంలో గణనాధుడ్ని దర్శించినట్లుగా ఈ ప్రాంతం వుందన్నారు. ఏ పని చేయాలన్నా ముందు విఘ్నేశ్వరుడికే తొలి పూజ వుంటుందన్నారు. గణనాధుని ఆశీస్సులు కావలి నియోజకవర్గ ప్రజలందరికి వుండాలని కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలంటే అది టిడిపి నేత మలిశెట్టికే సాధ్యమౌతుందన్నారు. 9 రోజుల పాటు విద్యుత్ దేదీప్యమాన అలంకారాల మధ్య వేడుకలు నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన మలిశెట్టి దంపతులకు, ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులను ఆయన అభినందించారు.

రాష్ట్రస్థాయి స్పోర్ట్స్‌కు నరసాపురం విద్యార్థులు

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : ఇందుకూరుపేట మండలం ఎంవీఆర్‌ఆర్ ఉన్నత పాఠశాల ప్లస్, నరసాపురం విద్యార్థులు నిన్న ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన నెల్లూరు జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో నరసాపురం పాఠశాల విద్యార్థులు ఘన విజయం సాధించారు. పి.జ్యోతి 9వ తరగతి విద్యార్థినీ అండర్ 14 ఇయర్స్ విభాగం లో 600 మీటర్స్, 60 మీటర్స్, లాంగ్ జంప్ నందు విజయం సాధించింది. పి.ఇందు 10 వ తరగతి విద్యార్థిని అండర్-16 ఇయర్స్ విభాగంలో లాంగ్ జంప్ మరియు హై జంప్‌లో జిల్లా మొదటి స్థానం సాధించింది. ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌లో నెల్లూరు జిల్లా తరుపున పాల్గొంటారు. వీరికి పాఠశాల నందు అభినందన సభ జరిగింది. ఈ అభినందన సభలో వీరు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావు, షాహీన, పర్వీన్, శ్రీనివాసులురెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ ముజీర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జీవో 115 రద్దు చేయాలని నర్సుల ఆందోళన

నెల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త- వైద్యం : కాంట్రాక్టు పద్ధతిలో ఏళ్ల తరబడి స్టాఫన నర్సులుగా పని చేస్తున్న తమకు తీవ్ర నష్టం కలిగేలా ప్రభుత్వం నూతంగా తీసుకొచ్చిన జీవో నెంబరు 115ను రద్దు చేయాలని ఏసీఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు నర్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి రూత్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అజీవోను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మంగళవారం నగరంలోని ప్రభుత్వ పెద్దాసుపత్రి వద్ద కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా రూత్ గ్రేస్ మాట్లాడుతూ తాము ఎంతో కష్టపడి మూడున్నర ఏళ్ల జీఎన్ఎం, నాలుగున్నరేళ్ల బీఎస్సీ నర్సింగ్ కోర్సు, రెండేళ్ల ఎయిస్సీ నర్సింగ్ కోర్సులు చేశామన్నారు. అలాంటి తాము ఏళ్ల తరబడి కాంట్రాక్టు పద్ధతిలో ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్నామన్నారు. తమను రెగ్యులర్ చేయాలని తాము కోరుతున్నామన్నారు. అయితే తమను కాదని కేవలం ఒక సంవత్సరం కోర్సు మాత్రమే చేసిన ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చి వారిని స్టాఫ్ నర్సులుగా ప్రమోట్ చేయడం అన్యాయమన్నారు. ఎక్కువ అర్హతలున్న స్టాఫ్ నర్సులకు కేవలం మూడు ప్రమోషన్లు ఉన్నాయన్నారు. తక్కువ అర్హతలుతున్న ఏఎన్ఎంలకు సూపర్‌వైజర్, పీహెచ్ఎన్, సీహెచ్ఓలుగా ప్రమోషన్లు ఇస్తున్నారని ఇది చాలదన్నట్లు స్టాఫ్ నర్సులుగా కూడా ప్రమోట్ చేయాలనడం ఎంత వరకు సబబు అన్నారు. 2019 నుంచి ఇప్పటి వరకు రెగ్యులర్ స్టాఫ్ నర్సుల నోటీఫికేషన్ ప్రకటించకపోవడం దారుణమన్నారు. సమాన పనికి సమాన వేతనం కూడా ఇవ్వడం లేదన్నారు. అందువల్ల 115 జీవోను రద్దు చేయడంతో పాటు తమను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పి.వేణు, నాయకులు శరత్‌బాబు, మేరిమాధురి, లీనాకుమారి తదితరులు పాల్గొన్నారు.

89వ సారి రక్తదానం చేసిన దేవిరెడ్డి

కోవూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కోవూరులోని సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి మంగళవారం జరిగిన రెడ్‌క్రాస్ రక్తదానం శిబిరంలో 89వ సారి రక్తదానం చేసి పలువురి మన్ననలు పొందారు. ఇప్పటివరకు ఆయన నేత్రాలపై ప్రజల్లో అవగాహన కల్పించి ఇప్పటివరకు 110 జతల నేత్రాలను ఐబ్యాంక్‌కు అందించేలా తగు చొరవ తీసుకున్నారు. వీటితో పాటు మండలంలో అనాథలైన శవాలకు కర్మకాండలు నిర్వహించి అధికారుల చేత శభాష్ అనిపించుకున్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న దేవిరెడ్డి సురేష్‌రెడ్డిని ఇటీవల జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా ప్రశంసా అవార్డును కూడా పొందారు. మంగళవారం సురేష్‌రెడ్డిని పడుగుపాడు సొసైటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి సుబ్రహ్మణ్యం, సీఈవో గోవర్ధన్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు గునుపాటి ప్రసాద్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కూలీల సంఖ్య తగ్గకుండా చూడండి; యంపిడిఓ రంగ సుబ్బరాయుడు

కలిగిరి,శప్టెంబర్10, ప్రభాతవార్త; ఉపాది హామీ పనుల్లో ఎక్కడా కూలీలు తగ్గకుండా చూడాల్సిన భాధ్యత మేట్లపై, ఏపిఓపై ఉందని కలిగిరి యంపిడిఓ రంగసుబ్బరాయుడు తెలిపారు. మంగళవారం యంపిడిఓ కలిగిరిలో ఉపాదికూలీలు పనులుచేసే ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు.ఈసందర్భంగా పనిచేసే విదానం, కూలీల మష్టర్లు, మెజర్మెంట్లు, ఫీల్డ్‌సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పనుల వద్ద ఎలాంటి ఇబ్బందులు వచ్చినా శిబ్బంది చూసుకొని కూలీలకు ఎక్కడా సమస్యలు రాకుండా చూడాలన్నారు.అదేవిధంగా మండలంలో జరుగుతున్న ఉపాదిపనులపై ఎపిఓను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాదిపనులు ప్రజలకు ముక్యంగా రైతులకు ఉపయోగపడేవిదంగా చేయాలన్నారు. గ్రామాలనుండి పిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిదులతో సమన్వయం చేసుకొని ముందుకు పోవాలని యంపిడిఓ సూసించారు. ఈకార్యక్రమంలో ఏపిఓ శ్రీనివసులు ఫీల్డ్‌సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష విరాళం అందజేసిన బచ్చు సోదరులు

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధికి లక్ష రూపాయల విరాళాన్ని కావలి వీరరాఘవ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అధినేతలు బచ్చు వీరాస్వామి,బచ్చు ఏడుకొండలు అందజేశారు. మంగళవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డికి లక్ష రూపాయల విరాళపు చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయార్దం ఈ విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేయాలని వారు కోరారు.

నలందలో ఒలంపియాడ్ పాఠశాలలో 'గ్రాండ్ పేరెంట్స్‌డే'

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : కావలి పట్టణం గొల్లమూడివారి వీధిలో వున్న నలంద ఒలంపియాడ్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం 'గ్రాండ్ పేరెంట్స్‌డే' వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఎంతోమంది గ్రాండ్ పేరెంట్స్ పాల్గొని మాట్లాడారు. మనవళ్లను, మనవరాళ్లను బాగా చూసుకుంటామని వారు అల్లరి చేస్తే సహిస్తూ వారు చెప్పేది వింటూ వారి తల్లిదండ్రుల నుండి చిన్న దెబ్బ అయినా పడకుండా అడ్డుకుంటున్నామన్నారు. మనవళ్లు, మనవరాళ్లు నిరుత్సాహానికి గురి కాకుండా చూస్తూ జీవితాంతం అవసరమయ్యే అనేక మంచి మాటలు బోధిస్తున్నామన్నారు. అనంతరం నలంద ఇంగ్లీషు మీడియం పాఠశాల డైరెక్టర్ యం.డి.వసీం మాట్లాడుతూ తాతలు, అమ్మమ్మలు, మనవళ్లు, మనవరాళ్ల మధ్య వున్న సంబంధాన్ని తెలియజేసేందుకే ఈ వేడుకలు నిర్వహించామన్నారు. వారి వల్ల పిల్లలకు ఎంతో ఉపయోగమన్నారు. వారి భవిష్యత్‌కు పునాదులుగా ఎంతో దోహదపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నలంద ఒలంపియాడ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితుల సహాయార్దం లక్ష విరాళం అందజేసిన బచ్చు వీరాస్వామి

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : విజయవాడ వరద బాధితుల సహాయార్దం కావలి రెడ్‌క్రాస్‌కు స్థానిక వీరరాఘవ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అధినేత బచ్చు వీరాస్వామి కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు మంగళవారం అందజేశారు. కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అందజేయడానికి ఒక కుటుంబానికి 500 రూపాయలు విలువ చేసే చీర, జాకెట్, లుంగీ, టవల్, దుప్పటితో కూడిన దుస్తులతో కిట్‌ను సిద్దం చేస్తున్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్ తెలిపారు. 200 దుస్తుల కిట్ల కోసం బచ్చు వీరాస్వామి, ఆయన కుటుంబ సభ్యులు లక్ష విరాళం అందజేశారన్నారు. దీంతో పాటు పలువురు రెడ్‌క్రాస్ సభ్యులు, యోగా సాధకులు రెడ్‌క్రాస్‌కు విరాళాలు అందజేస్తున్నారన్నారు. రెడ్‌క్రాస్ నిత్య యోగ సాధన సభ్యులు నల్లూరు పద్మ 20 కిట్ల కోసం పది వేల రూపాయలు, సోమిశెట్టి సుజన 2 వేలు, గోరంట్ల శ్రీనివాసులు వెయ్యి రూపాయలు అందజేశారు. పలువురు రెడ్‌క్రాస్ బాధ్యులు పది వేల రూపాయల వంతున విరాళాలు ప్రకటించినట్లు రవిప్రకాష్ తెలిపారు. ఆయన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

గామీణ ప్రాంతాల్లోనూ మెడికవర్ సేవలు పేదలకు ఉచిత వైద్యం

ముత్తుకూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న నెల్లూరులోని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గ్రామీణ ప్రాంతాల్లోనూ వైద్య సేవలను అందిస్తుంది. నిరుపేదలు నివాసం ఉండే ప్రాంతాల్లో ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించి ప్రజలకు ఉచిత వైద్యం అందజేస్తున్నారు. తాజాగా మంగళవారం ముత్తుకూరు మండలం, పోతినాయుడు దిబ్బ గ్రామంలో మెడికవర్ వైద్య బృందం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. డ్యూటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌగంధిక వైద్య శిభిరానికి హాజరైన ప్రజలకు వివిధ పరీక్షలను నిర్వహించారు. సుమారు 150 మంది ఈ వైద్య శిభిరానికి హాజరయ్యారు. వారందరికీ రక్త పరీక్షలు, బీపీ, ఈసిబి, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేకించి మహిళలకు గర్భసంచి పరీక్షలు, రొమ్ము పరీక్షలు నిర్వహించారు. చిన్న చిన్న సమస్యలున్న వారికి అక్కడే ఉచితంగా మందులు అందజేశారు. ఇతర సమస్యలున్న వారికి అక్కడే ఉచితంగా మందులు అందజేశారు. ఇతర సమస్యలున్న వారికి హాస్పిటల్‌కు వస్తే ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా పోతినాయుడు దిబ్బ గ్రామస్తులు మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బందితో పాటు పంచాయితీ మాజీ సర్పంచ్ పాముల శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గవర్నింగ్ బాడీ సమావేశం

కావలి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : బోగోలు మండలం కడనూతల వద్ద వున్న ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కళాశాల మేనేజింగ్ ట్రస్టీలు బాలసాకేత్‌రెడ్డి, మహిమ, డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ఆడిట్ ఎ.సురేష్‌బాబు, డైరెక్టర్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ వీరనారాయణరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్.వి.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగం మండల సాధారణ సర్వసభ్య సమావేశం

సంగం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : సంగం మండలం సాధారణ సర్వసభ్య సమావేశం మండలాధ్యక్షురాలు కంటాబత్తిన పద్మావతమ్మ అద్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎంపిడిఓ గోపి మండలాభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. సర్పంచ్‌లు,ఎంపిటి సభ్యులు పలు సమస్యల విషయం అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ గోపి మాట్లాడుతు రానున్న వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని అన్నారు. ఇటీవల జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధీహామి పనుల ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. మెడికల్ సిబ్బంది ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాదులపట్ల అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సోమ్లానాయక్, ఎన్ఆర్‌జిఎస్ ఎపిఓ సురేష్, సర్పంచ్‌లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.